ఉత్సాహంగా పోస్టల్ ఉద్యోగుల కల్చరల్ పోటీలు

ఎదులాపురం, అక్టోబర్ 20 : పోస్టల్ ఉద్యోగులు సరదాగా గడిపేందుకు గానూ నిర్వహించిన కల్చరల్ పోటీలు ఉత్సాహంగా సాగాయి. ఆదిలాబాద్‌లోని గాయత్రి గార్డెన్‌లో ఆదివారం ఉద్యోగుల కోసం నిర్వహించిన కల్చరల్ పోటీలను ఉమ్మడి జిల్లా పోస్టల్ సూపరింటెండెంట్ సిద్దార్థ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, వారి పిల్లలు చేసిన నృత్యాలు, పాడిన పాటలు అలరించాయి. మానసికోల్లాసం కోసం పలు రకాల క్రీడా పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధికారులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

బేల, అక్టోబర్ 20 : సాంగిడి గ్రామానికి చెందిన శ్యాంరావ్ భార్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. బాధిత కుటుంబ సభ్యులను ఆదివారం మాజీ మంత్రి జోగు పరామర్శించారు. ఆయన వెంట గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మనోహర్, నాయకులు సతీశ్ పవార్, మధుకర్, గంభీర్ రాక్రే, మాజీ సర్పంచ్ గంగన్న, సింగిల్ విండో చైర్మన్ బాలచందర్, రాకేశ్, జీవన్ ఉన్నారు.

కుమ్రం భీం వర్ధంతిని జయప్రదం చేయాలి

నార్నూర్, అక్టోబర్ 20 : నార్నూర్‌లో మంగళవారం నిర్వహించనున్న కుమ్రం భీం వర్ధంతికి ఆదివాసీలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ వైస్ మాజీ చైర్మన్ తొడసం నాగోరావ్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ వర్ధంతిని విజయవంతం చేసేందుకు ఆదివాసీ సమాజ పెద్దలు, మేధావులు, ఉద్యోగులు, ఆదివాసీ అనుబంధ సంఘాల నాయకులు, యువకులు తరలిరావాలని కోరారు. ఇక్కడ తుడుందెబ్బ డివిజన్ అధ్యక్షుడు కనక ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు మెస్రం మానిక్‌రావ్, మాజీ సర్పంచ్‌లు మడావి సాగర్, ఆడా శ్రీరామ్, మాజీ ఎంపీటీసీ ధర్ము, ఆనంద్‌రావ్, రాయిసిడాం రూప్‌దేవ్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

బోథ్, అక్టోబర్ 20 : మండలంలోని సాయి నగర్ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడె గజేందర్ అన్నారు. ఆదివారం కాలనీలో నిర్వహించిన బతుకమ్మ సంబురాల్లో పాల్గొని పూజలు చేశారు. అనంతరం కాలనీలో నెలకొన్న సమస్యలను కాలనీవాసులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగారెడ్డి, వైస్ చైర్మన్ వసంత్, బ్లాక్ ప్రెసిడెంట్ అల్లూరి ప్రపుల్ రెడ్డి, బోథ్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పోతారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

బాసర, అక్టోబర్ 20 : గుర్తు తెలియని మృతదేహం లభ్యమైన ఘటన బాసర మండలం రేణుకాపూర్ చెరువులో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్ఐ గణేశ్ వివరాల ప్రకారం..అటుగా వెళ్తున్న స్థానికులు రేణుకాపూర్ చెరువులో మృతదేహాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని గజ ఈతగాళ్ల సహాయంతో మృతదేహాన్ని బయటకు తీశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలి

ఎదులాపురం, అక్టోబర్ 20 : ఆదిలాబాద్ జిల్లాలో ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో పని చేస్తున్నఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించి, ఏడు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ డిమాండ్ చేశారు. ఆదిలాబాద్‌లోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఏఎన్ఎంల జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కలెక్టర్, ఐటీడీఏ పీవో స్పందించి ఏఎన్ఎంలకు 7 నెలల నుంచి వేతనాలు చెల్లించని కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న, ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్, ఏఎన్ఎం యూనియన్ అధ్యక్ష, కార్యదర్శుల కమల, అనిత, కోశాధికారి శ్యాంసుందర్, ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శులు జంగుబాయి, అశ్విని, సభ్యులు విజయ్‌కుమార్, రాజేశ్వర్ పాల్గొన్నారు.

సోయాబీన్ తాత్కాలిక కొనుగోలు నిలిపివేత

ఎదులాపురం, అక్టోబర్ 20: జిల్లాలో ఈ నెల 21, 22వ తేదీల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ప్రాథమిక సహకార సంఘాల ద్వారా చేపడుతున్న సోయాబీన్ కొనుగోలు కేంద్రాలను తాత్కాలికంగా నిలిపి వేస్తున్నట్లు మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి ఈ నెల 23వ తేదీ నుంచి సోయాబీన్ కొనుగోలు యథావిధిగా కొనుగోలు చేస్తామని పేర్కొన్నారు. రైతులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలి

ఉట్నూర్, అక్టోబర్ 20 : ఏజెన్సీ ప్రాంత రైతులు ప్రభుత్వం అందించే నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసి విత్తుకోవాలని హైమెండోర్ఫ్ రైతు ఉత్పత్తిదారుల సంస్థ సీఈవో కాంబ్లే ప్రజ్ఞశీల్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం అందించే టీఎస్ విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. తక్కువ నీటి ఎద్దడిని తట్టుకునే విత్తనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అవసరం ఉన్న రైతులు ఉట్నూర్ మండల సమాఖ్య కార్యాలయం నందు సంప్రదించాలని కోరారు. ఇక్కడ జాడి వెంకటేశ్, రైతులు ఉన్నారు.

దీపావళి పండుగకు సిద్ధమవుతున్న ఆదివాసీలు

గానుగ ద్వారా నువ్వుల నూనె తీస్తున్న ఆదివాసీ గిరిజనులు

ఇంద్రవెల్లి, అక్టోబర్ 20 : ఆదివాసీ గిరిజనులు ఎంతో భక్తిశ్రద్ధలతో వైభవంగా జరుపుకునే దీపావళి పండుగ, గుస్సాడీ దండారీ ఉత్సవాల నిర్వహణకు సిద్ధమవుతున్నారు. ఆదివారం వాల్గొండా గ్రామ పంచాయతీ పరిధిలోని పోల్లుగూడలో ఆదివాసీ గిరిజనులు నువ్వులతో గానుగాపై నూనె తీశారు. దీపావళి పండుగతోపాటు గుస్సాడీ దండారీ ఉత్సవాల్లో భాగంగా ఏత్మాసుర్ దేవతలకు ప్రత్యేక పూజలతో పాటు దీపాలు, కులదేవత దీపారాధన కోసం, నైవేద్యాల తయారీకి కోసం స్వచ్ఛమైన నువ్వుల ద్వారా నూనె తీస్తున్నారు.

నార్నూర్: ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు, రైతులు

ఉట్నూర్: ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



బోథ్: తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న మాజీ జడ్పీటీసీ, నాయకులు

సిరికొండలో రైతులతో కలిసి నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

రైతు భరోసా కోసం రణం

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుతో కదిలిన దండు
- కాంగ్రెస్ సర్కారుపై యుద్ధం
- మండల కేంద్రాల్లో ధర్నాలు, రాస్తారోకోలు



గుడిహత్నూర్: ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బేల, అక్టోబర్ 20 : రైతుల సంక్షేమాన్ని కాంగ్రెస్ పార్టీ విస్మరించిందని మాజీమంత్రి జోగు రామన్న ఆరోపించారు. రైతు భరోసా చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం బేలలో మాజీ మంత్రి జోగు రామన్న ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై బీఆర్ఎస్ నాయకులు, రైతులతో కలిసి నిరసన తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావ్ ఫ్లెక్సీలను దహనం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ ఎకరానికి రూ.15 వేలు రైతు భరోసా ఇస్తామని చెప్పి రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గ్రామాల్లో అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రౌత్ మనోహర్, బీఆర్ఎస్ నాయకులు గంభీర్ రాక్రే, ప్రమోద్ రెడ్డి, దేవన్న, జక్కుల మధుకర్, తేజ్‌రావ్, సతీశ్ పవార్, రైతులు పాల్గొన్నారు.

రుణమాఫీ, రైతుభరోసా అమలు చేయకపోతే అసెంబ్లీని ముట్టడిస్తాం

జైనథ్, అక్టోబర్ 20: రైతులకు రుణమాఫీ, రైతు భరోసా అమలు చేయకపోతే రాష్ట్ర అసెంబ్లీని, జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు రమేశ్ అన్నారు. రైతు భరోసా ఇవ్వమని చెప్పిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు వ్యాఖ్యలను నిరసిస్తూ జైనథ్ బస్టాండు వద్ద బీఆర్ఎస్ నాయకులు ఆందోళన చేపట్టారు. సీఎం దిష్టిబొమ్మను దహనం చేసే క్రమంలో జైనథ్ రూరల్ సీఐ, పోలీసులు అడ్డుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోవర్ధన్, మాజీ వైస్ ఎంపీపీ విజయ్‌కుమార్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గణేశ్ యాదవ్, సిర్సన్న మాజీ సర్పంచ్ ఊశన్న, నాయకులు వేణుగోపాల్ యాదవ్, రాంరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

నార్నూర్, అక్టోబర్ 20 : రైతు భరోసా ఇవ్వమని చెప్పిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యలను నిరసిస్తూ నార్నూర్‌లోని గాంధీ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నాయకులు, రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా జడ్పీ మాజీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. రైతు భరోసా విషయంలో మోసం చేసిందని విమర్శించారు. పాలన చేతకకపోతే సీఎం రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సంక్షేమానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాదవ్ శ్రీరామ్‌నాయక్, వైస్ మాజీ చైర్మన్ నాగోరావ్, నార్నూర్ సహకార సంఘం చైర్మన్ సురేశ్, ఉట్నూర్ మాజీ జడ్పీటీసీ రాథోడ్ చారులత, మాజీ వైస్ఎంపీపీ జాదవ్ చంద్రశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాసీం, మాజీ ఎంపీపీ మెస్రం రూప్‌దేవ్, రాథోడ్ శివాజీ, రైతులు పాల్గొన్నారు.

ఉట్నూర్, అక్టోబర్ 20 : ఉట్నూర్‌లోని ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బీఆర్ఎస్ నాయకుడు భరత్ చౌహాన్, నాయకులు సలీం, రాజేశ్, సోనేరావ్, సురేశ్, సత్యం పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి, అక్టోబర్ 20 : రైతు భరోసా ఇవ్వమని చెప్పిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యలను నిరసిస్తూ ఇంద్రవెల్లిలోని అంబేద్కర్ చౌక్‌లోని ప్రధానరోడ్డుపై బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పార్టీ మండలాధ్యక్షుడు మారుతిపటేల్ డోంగ్రే ఆధ్వర్యంలో నాయకులు ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కోఆర్డినేటర్ షేక్ సుఫియాన్, జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ అబ్దుల్ అమ్జద్, మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు మిర్జా జిలానీ బేగ్, సోషల్ మీడియా నాయకుడు ధనరాజ్, నాయకులు శివాజీ, ప్రకాశ్ పాల్గొన్నారు.

బోథ్, అక్టోబర్ 20 : రైతు భరోసా వెంటనే విడుదల చేయాలని మాజీ జడ్పీటీసీ సంధ్యారాణి డిమాండ్ చేశారు. ఆదివారం బోథ్ లోని అంబేద్కర్ చౌక్ వద్ద రైతులకు రైతు భరోసా ఇవ్వనందుకు, ఆంక్షలు లేని రుణమాఫీ అమలు చేయాలని పార్టీ నాయకులు నిరసన తెలిపారు. అనంతరం తహసీల్ కార్యాలయంలో డీటీ మల్లేశ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు తాహెర్ బిన్ సలాం, సర్పంచ్‌ల సంఘం మాజీ మండలాధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, రమణ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎలుక రాజు, బోథ్ మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, నాయకులు నరేందర్, సత్యనారాయణ, సోమ్మన్న రాజేందర్, వినయ్, రైతులు పాల్గొన్నారు.

ఇచ్చోడ, అక్టోబర్ 20 : రైతులకు ఎకరానికి రూ.15వేలు రైతు భరోసా ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందంటూ సిరికొండ, ఇచ్చోడ మండల కేంద్రాల్లోని రహదారిపై రైతులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు నిరసన చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఇచ్చోడ మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాయకులు సుభాష్, పాండురంగ్, శ్రీకాంత్ రెడ్డి, వెంకటేశ్, శిరీష్ రెడ్డి, రమేశ్, ప్రవీణ్, ఫరీద్, సురేందర్ రెడ్డి, మారుతి, మాజీ సర్పంచ్‌లు పెంటన్న, సూర్యకాంత్, విజయ్‌కుమార్, మాజీ ఎంపీటీసీ సూర్యకాంత్, మండల నాయకులు చందు, సునీల్, ప్రభాకర్, సంతోష్, లక్ష్మణ్, భీంరావ్, లతీఫ్, నర్సయ్య, ప్రకాశ్, రాములు, మల్లేశ్, సుభాష్ పాల్గొన్నారు.

గుడిహత్నూర్, అక్టోబర్ 20 : మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమల్‌గౌడ్, మాజీ ఎంపీపీ కేంద్రె న్యాను, బీఆర్ఎస్ నాయకులు తిరుమల్‌గౌడ్, భీంరావ్ నాయక్, జాదవ్ రమేశ్, సంగ ఆశన్న యాదవ్, ప్రకాశ్, రాహుల్, సలీంఖాన్, రాము, దేవన్న, సుశీల్, శ్రీనివాస్‌గౌడ్, గుణవంత్‌రావ్, గౌస్ పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి రైతు ద్రోహి

నేరడిగొండ, అక్టోబర్ 20 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ అన్నదాతలను మోసం చేసిన రైతు ద్రోహి అని నేరడిగొండ ఎంపీపీ రాథోడ్ సజన్ మండిపడ్డారు. మండల కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ ఆదేశాల మేరకు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు, పార్టీ శ్రేణులు, రైతులు సర్వీస్ రోడ్డు పై బైఠాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖ మంత్రి రైతు భరోసా ఇవ్వమన్న మాటలను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఏడాదికి రెండు దఫాలుగా ఎకరాకు రూ.10 వేలు అందించి రైతులను ఆదుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ శివా రెడ్డి, మాజీ జడ్పీటీసీ సయ్యద్ జహీర్, వీడీసీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ దేవేందర్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సాబ్లే నానక్‌సింగ్, మాజీ ఎంపీటీసీ పండరి, నాయకులు రాథోడ్ సురేందర్, ప్రతాప్‌సింగ్, పవన్, కుంట కిరణ్‌కుమార్‌రెడ్డి, అనిల్, ధనుంజయ్, సరిచంద్, శేఖర్, మంగునాయక్, శ్రీనివాస్, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

తలమడుగు, అక్టోబర్ 20 : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పూర్తి స్థాయి రుణమాఫీ చేయకుండా, రైతు భరోసా ఇవ్వకుండా మోసం చేస్తున్నదని బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మొట్టె కిరణ్ ఆరోపించారు. రైతు భరోసా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ తలమడుగులోని తహసీల్ కార్యాలయం ఎదుట రైతులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ తోట వెంకటేశ్, నాయకులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, అభిరాం రెడ్డి, కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి, అబ్దుల్లా, ప్రకాశ్, సుదర్శన్ రెడ్డి, రాంబాయి, పల్లవి, ఆశన్న యాదవ్, జనార్దన్, రవికాంత్ యాదవ్, లక్ష్మణ్, మహేశ్, రవి, గజానన్, నేతుల గంగన్న, మాధవ్‌రావ్, ప్రకాశ్ రెడ్డి, ప్రవీణ్, సతీశ్ రెడ్డి, అజయ్, నవీన్ రెడ్డి, రమేశ్, నర్సింహులు, ప్రతాప్, మాజీ సర్పంచ్‌లు సాకే ఆనంద్, కంది నర్సింహులు, పొచ్చన్న, రాజేశ్వర్, దేవ్‌రావ్, మాజీ ఎంపీటీసీ చంటి తదితరులు పాల్గొన్నారు.

తాంసి, అక్టోబర్ 20: మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ఆవరణలో బీఆర్ఎస్ నాయకులు రైతులతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వంపై పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల మాజీ కన్వీనర్ కృష్ణ రత్న ప్రకాశ్, నాయకులు వినోద్ రెడ్డి, మహేందర్, రఘు, అశోక్, రజినీకాంత్ రెడ్డి, భూమన్న, ఉత్తమ్, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

కుభీర్, అక్టోబర్ 20 : మాజీమంత్రి కేటీఆర్ ఆదేశానుసారం రైతు భరోసా ఇవ్వనందుకు రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా కుభీర్‌లోని పార్డి(బీ) ఎక్స్‌రోడ్డులోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ నాయకులు సీఎం డౌన్ డౌన్ అంటూ నిరసన చేపట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎన్నీల అనిల్, ఉద్యమనాయకుడు, సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు పుప్పాల పీరాజీ, వైస్ ఎంపీపీ మొహియొద్దీన్, దొంతుల దేవీదాస్, దత్తాత్రి, లింగన్న, గంగాధర్, సాయినాథ్, లక్ష్మణ్, రైతులు పాల్గొన్నారు.

ఖానాపూర్, అక్టోబర్ 20: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు అదే విధంగా ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్ నాయక్ ఆదేశాల మేరకు ఆదివారం ఖానాపూర్‌లోని తెలంగాణ చౌరస్తాలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఎగవేతపై బీఆర్ఎస్ నాయకులు, రైతులు నిరసన చేపట్టారు. రోడ్డుపై బైఠాయించి కాంగ్రెస్ డౌన్.. డౌన్.. అంటూ నినాదాలు చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పలు అంశాలతో కూడిన వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు నారాయణరావు, రాజ గంగన్న, గౌరికర్ రాజు, రామునాయక్, ఖలీల్, వాలిసింగ్, మురళి, గోపాల్, రాజన్న, మల్లేశ్, మహిపాల్, నరేశ్, మండల, పలు గ్రామాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

దస్తురాబాద్, అక్టోబర్ 20 : మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ముడికే ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు నిరసన తెలిపారు. ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులను పోలీసులు వచ్చి చెదరగొట్టి అక్కడి నుంచి పంపించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ భూక్యా రాజు నాయక్, ప్రధాన కార్యదర్శి అర్గుల రాజనర్సయ్య, నాయకులు కమలాకర్ గౌడ్, గంగన్న, శంకర్, రాములు, విజయ్ కుమార్, నర్సయ్య, సాయికుమార్, మహేశ్, కిశోర్ పాల్గొన్నారు.

రైతులను మోసం చేసిన ప్రభుత్వం

పెంబి, అక్టోబర్ 20 : రైతు భరోసాపై తెలంగాణ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సల్లా నరేందర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ సర్కారుకు వ్యతిరేకంగా మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు నిరసన చేపట్టారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పూర్ణచందర్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గంగారెడ్డి, నాయకులు మహేందర్, గాండ్ల శంకర్, పరశురాం, రమేశ్, సూర్య పాల్గొన్నారు.

బజార్‌హత్నూర్, అక్టోబర్ 20 : బజార్‌హత్నూర్‌లో బీఆర్ఎస్ నాయకులు, రైతులు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ రాజారాం, సీనియర్ నాయకులు భూమయ్య, నాయకులు సాయిచైతన్య, జనార్దన్, ప్రభు, మారుతి, శరత్ పాల్గొన్నారు.

పెన్‌గంగ జలంతో ఆంజనేయుడికి అభిషేకం

భీంపూర్, అక్టోబర్ 20: రైతు భరోసా ఇవ్వని సర్కారుకు బుద్ధి తెప్పించాలని భీంపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు పెన్‌గంగ జలంతో ఆంజనేయుడికి అభిషేకం చేశారు. అనంతరం రాస్తారోకో చేశారు. కార్యక్రమంలో నాయకులు మడావి లింబాజీ, అనిల్, నితిన్, ధరమ్‌సింగ్, జాదవ్ రవీందర్, జహూర్ అహ్మద్, బాదర్, అఫ్రోజ్, సంతోష్, అశ్విన్, ప్రణీత్, జమునాబాయి పాల్గొన్నారు.

కుంటాల, అక్టోబర్ 20: రైతు భరోసాను కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ కుంటాలలో బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఎస్ఐ భాస్కరా చారి ఆందోళన చేస్తున్న నాయకులకు సర్దిచెప్పి విరమింపజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ పడకంటి దత్తు, జిల్లా సోషల్ మీడియా వర్కింగ్ ప్రెసిడెంట్ పెంటవార్ దశరథ్, మైనార్టీ అధ్యక్షుడు ఖదీర్, మాజీ సర్పంచ్ దాసరి కిషన్, పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పోశెట్టి, వంశీ, సాయిరాజ్ పాల్గొన్నారు.

తలమడుగులో..

తాంసి: నినాదాలు చేస్తున్న రైతులు, బీఆర్ఎస్ నాయకులు

బజార్‌హత్నూర్: రైతులను చెదరగొడుతున్న పోలీసులు

భీంపూర్: ఆంజనేయ స్వామిని ప్రార్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

తాంసి, అక్టోబర్ 20 : కప్పర్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో 1989-90లో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. తమకు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు దేవీదాస్, సుధాకర్, సుదర్శన్, నారాయణ రెడ్డిని శాలువాలతో సన్మానించి పాదాభివందనం చేశారు. మరణించిన తోటి విద్యార్థులకు, ఉపాధ్యాయులను స్మరించుకుంటూ నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెచ్ఎం శంషీర్ ఖాన్, జడ్పీ హెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు కిష్టన్న, మనోహర్, పూర్వ విద్యార్థులు పడాల శేఖర్, రమేశ్, శంకర్, లక్ష్మణ్, వికాస్ రెడ్డి, నారాయణ యాదవ్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు బైంసా క్రీడాకారులు

రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులు

భైంసా, అక్టోబర్ 20: మంచిర్యాల జిల్లా సీసీసీ నస్పూర్ ఆదిత్య ఉన్నత పాఠశాలలో శనివారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మంచిర్యాల వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ - 14,17 ఎస్‌జీఎఫ్ క్రీడాపోటీల్లో భైంసా నుంచి ఐదుగురు క్రీడాకారులు పాల్గొనగా ఒకరు బంగారు పతకం, ఇద్దరు రజత పతకం, ఇద్దరు కాంస్య పతకం సాధించినట్లు కరాటే కోచ్‌లు రాజశ్రీ, శివరాజ్ గౌడ్ తెలిపారు. ఆరుషి, రాజేశ్వరి, చైతన్య, మమత, అరవింద్‌లు పతకాలు సాధించారని పేర్కొన్నారు. వీరు వచ్చే నెల 2, 3, 4 తేదీల్లో సంగారెడ్డిలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు.

సానారి గ్రామాభివృద్ధి కమిటీ

కుభీర్, అక్టోబర్ 20 : సానారి గ్రామాభివృద్ధి కమిటీ (వీడీసీ)ని ఆదివారం గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నాగ భూషణ్, ఉప అధ్యక్షుడిగా నర్వాడే సతీశ్, ప్రధాన కార్యదర్శిగా భోజరాం, కోశాధికారి సంభాజీ ఎన్నికయ్యారు.

కుమ్రం భీం విగ్రహావిష్కరణకు ఆహ్వానం

మాజీ జడ్పీ చైర్మన్‌ను ఆహ్వానిస్తున్న కమిటీ సభ్యులు

నార్నూర్/ఉట్నూర్,అక్టోబర్ 20 : జైనూర్, నార్నూర్ మండలాల సరిహద్దులో ఈ నెల 26వ తేదీన నిర్వహించనున్న కుమ్రం భీం విగ్రహావిష్కరణ మహోత్సవానికి రావాలని పాట్నాపూర్, మరపగూడ, భవానిగూడ, దేవరిగూడ, దేవ్‌పటార్, అందుగూడ విగ్రహ ఉత్సవ కమిటీ సభ్యులు ఆదివారం ఉట్నూర్‌లో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ